# గుంటూరు వార్త

## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**గుంటూరు విద్య, మార్చి 23 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం గుంటూరు పట్టణంలో గల హిందూ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును అమలు, పరీక్షల సమయంలో చుట్టుప్రక్కల జెరాక్స్ మెషిన్ దుకాణాలు మూసివేయడం అంశాలను గురించి వాకబు చేశారు. జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మార్చి 16వ తేదీ నుండి



గమనించారు. పరీక్షా కేంద్రంలో కనీస అవసరాలైన తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనుటకు బస్ సౌకర్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ జరుగుతున్నాయన్నారు. ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో 149 కేంద్రాల్లో 27,699 మందికి పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారి పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం

### - వ్యక్తి మృతి



**యడ్లపాడు,మార్చి 23, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం పాత నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దార వీరాంజనేయులు (40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషాద ఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది.పోలీసుల సమాచారం మేరకు, సోమవారం ఉదయం సుమారు 05:30 గంటల సమయంలో, వీరాంజనేయులు ఏపీ 39 డబ్ల్యూ సి 5323 నంబరు గల టాటా ఇంట్రా వి50 వాహనాన్ని నడుపుతూ దర్శి గ్రామం నుంచి మిల్క్ క్రీమ్ (వెన్న)ను లోడ్ చేసి విజయవాడకు తీసుకెళ్తున్నారు.ఈ క్రమంలో జాతీయ రహదారి16పై యడ్లపాడు గ్రామం పరిధిలో నిమ్మతోట సమీపంలో ప్రయాణిస్తున్న సమయంలో, ముందుగా కేపీ 671680 నంబరు గల లారీ డ్రైవర్ ముందస్తు జాగ్రత్తలు పాటించకుండా,సిగ్నల్స్ ఇవ్వకుండా, అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా రోడ్డుపై వాహనాన్ని నిలిపి ఉంచడం జరిగింది. దీంతో వీరాంజనేయులు నడుపుతున్న వాహనం ముందున్న లారీని ఢీకొన్నది.ఈ ప్రమాదంలో దార వీరాంజనేయులు తీవ్ర రక్త గాయాలు పొందడంతో సంఘటన స్థలంలోనే మరణించారు.మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహానికి చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించి అనంతరం బంధువులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ.శివరామకృష్ణ తెలియజేశారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి నాదెండ్ల మనోహర్

**కొల్లిపర, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారుల సహకారంతో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.సోమవారం కొల్లిపరలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం మంత్రి నాదెండ్ల



సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన అర్జీలను పరిశీలించి అధికారులు తక్షణమే చర్యలు తీసుకుంటారని చెప్పారు.ప్రతి సమస్యకు పరిష్కారం లభించితీరుందని ఆయన వెల్లడించారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్ధవంతంగా పారదర్శకంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి మనోహర్ ఆదేశించారు.ప్రజలతో సత్సంబంధాలు కలిగి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రభుత్వ శాఖల అధికారులు చొరవచూపాలని తెలిపారు.నేరుగా సమస్యలను తెలియజేసేందుకు ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రతి సమస్యను నిర్ణీత గడువులోగా పరిష్కరించి ప్రజలలో విశ్వాసం పెంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు రేషన్ సరఫరా,పెన్షన్లు మంజూరు,గృహనిర్మాణ పథకాలు,మంచినీటి సరఫరా,రహదారుల అభివృద్ధి,విద్యుత్,మురుగునీటిపారుదల వ్యవస్థ, వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యల అర్జీలు అందినందున వెంటనే పరిష్కరించాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల సమస్యలను మంత్రి నాదెండ్ల మనోహర్ శ్రద్ధగా విన్నారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గ్రామాలభివృద్ధి,పొదుపు సంఘాల సంక్షేమం,స్త్రీ శక్తి పథకం,రహదారుల అభివృద్ధి, వ్యవసాయ రంగం సంక్షేమం కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదన్నారు.14 రోజులలోపు సమస్యలను పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా చర్యలు తీసుకుంటామని చెప్పారు.కొల్లిపర మండలంలో ఎక్కువగా రెవెన్యూ సమస్యలు వస్తున్నాయని మంత్రి వెల్లడించారు.అన్నయోజన పథకం కింద అర్హులైన వారికి వర్తించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.కనీసం గుంత పూడ్చలేని రహదారుల దుస్థితిని గత ప్రభుత్వ హయాంలో చూశామన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.37 కోట్లు నిధులతో రహదారుల అభివృద్ధికి కేటాయించినట్లు చెప్పారు.వేసవికాలంలో పంటకాల్వలు, మురుగునీటి పారుదల వ్యవస్థ, అంతర్గత రహదారులు అభివృద్ధిని వేసవిలో పూర్తి చేసుకోవాలన్నారు.నిబద్ధతతో పనిచేసే అధికార యంత్రాగాన్ని ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఎక్కడైనా ఇబ్బంది కలిగితే నిలదీయవచ్చన్నారు. వైద్య,పంచాయతీరాజ్,రెవెన్యూ,పోలీస్ శాఖ పరంగా తప్పులు జరిగితే ప్రశ్నించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లిపర మండల తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ,ఎంపిడివో విజయలక్ష్మి,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ,జనసేన,బిజెపి.తెదేపా నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## నగరంలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ సర్జరీలు వేగంగా చేయాలి

### -కమిషనర్ కే.మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 23,ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో నగరంలో ఉన్న వీధి కుక్కల కు కుటుంబ నియంత్రణ సర్జరీలు (ఏబీసి) వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, రోజువారీ నివేదిక తమకు అందించాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో ప్రజారోగ్య అధికారులు, ఏబీసి ఏజన్సీ ప్రతినిధులతో కమిషనర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. నగరంలో వార్డ్ ల వారీగా సమస్యాత్మక ప్రాంతాల్లో వీధి కుక్కలకు ఏబీసి, ఏఆర్వీ ని వేగంగా చేయాలని, ప్రతి రోజు 100 చేసేలా లక్ష్యంతో సిబ్బంది, మౌలిక వసతులను సిద్ధం చేసుకోవాలని ఏజన్సీ ప్రతినిధులకు స్పష్టం చేశారు. ఏబీసి కేంద్రంలో, క్షేత్ర స్థాయిలో కుక్కలను పట్టుకునే క్రమాన్ని జిఎంసి నుండి పర్యవేక్షణకు ప్రత్యేకంగా సూపర్వైజర్లను కేటాయించాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. ఏబీసి సెంటర్ లో అవసరమైన మౌలిక వసతులను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఈఈని, ప్రతి రోజు జరుగుతున్న ఏబీసిల వివరాలను తమకు అందించాలని విఏఎస్ ని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నాగేశ్వరరావు, ఈఈ విష్ణు, ఏబీసి ఏజన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనుల్లో అధికారులు నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరిక

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 23, (ప్రభాత వార్త) :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేదని, ఎక్కడైనా సిబ్బంది, అధికారులు, సచివాలయ సెక్రెటరీలు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం ఓల్డ్



క్లబ్ రోడ్, బస్టాండ్ మెయిన్ రోడ్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. కమిషనర్ అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రధాన కాల్వల్లో పూడికతీత పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో డ్రైన్లపై ఆక్రమణలను తొలగించాలన్నారు. డ్రైన్లు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయని, కమర్షియల్ సంస్థలు డ్రైన్లలో వ్యర్థాలు వేస్తే భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ఆదేశించారు. ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో డ్రైన్లలో మెష్ లు ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్నం సమయంలో చేపట్టే గ్యాంగ్ వర్క్ పనులు మరింత సమర్థవంతంగా జరగాలని, విధుల్లో పారిశుధ్య కార్మికుల హాజరు నూరు శాతం ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. డ్రైన్ల క్లీనింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయడంతో పాటు, ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియ నూరు శాతం పక్కాగా జరిగేలా చూడాలన్నారు. పారిశుధ్య మెరుగుదలలో భాగంగా నగరంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి తక్షణమే క్లస్టర్ కంపోస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, నగరంలోని ఖాళీ స్థలాలను గుర్తించి వెంటనే వాటిలో జీఎంసీ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని, నోటీసులు ఇచ్చినా స్పందించని ఖాళీ స్థలాల యజమానులపై తక్షణమే అపరాధ రుసుం (పెనాల్టీ) విధించాలని ప్రజారోగ్య అధికారులకు సూచించారు. వ్యాపార సంస్థలు తప్పనిసరిగా కమర్షియల్ ఏజన్సీకే ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గార్బేజ్ వల్నర్బుల్ పాయింట్స్ ఉండడానికి వీలు లేదని, ఎస్ఎస్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ పర్యటనలో ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## వట్టిచెరుకూరు చెరువు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన కలెక్టర్

**వట్టిచెరుకూరు, మార్చి 23, ప్రభాతవార్త :** వట్టిచెరుకూరు ఊర చెరువు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సోమవారం మన సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికీ నీరు భావనతో అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కృషి సంచయి యోజన కింద పనులను రూ.50 లక్షలతో మంజూరు చేశారని వివరించారు. ఊర చెరువును ఆహ్లాదంగా,



సుందరంగా తయారు చేయడం జరుగుతుందని, చిన్నారులు ఆడుకునే విధంగా పరికరాలు ఏర్పాటు, పెద్దలు కూర్చొని సంతోషంగా గడుపుటకు బల్లలు ఏర్పాటు, గట్టు చుట్టూ మొక్కలు ఏర్పాటు, వాకింగ్ ట్రాక్, జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తూ ఒక చక్కటి ఆహ్లాదకరమైన పిక్నిక్ స్పాట్ మాదిరిగా తయారు చేయుటకు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఊర చెరువుతోపాటు చుట్టుప్రక్కల దాదాపు వంద ఎకరాల్లో చిన్న చిన్న చెరువులు ఉన్నాయని, ప్రధానంగా ఊర చెరువులో 14 ఎకరాలుగా ఉన్న ఒక భాగాన్ని, 7 ఎకరాలుగా ఉన్న మరో భాగాన్ని తీసుకుని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఊర చెరువుకు అప్పాపురం ఛానల్ నుండి గ్రావిటీ ద్వారా నీరు నిత్యం చెరువులోకి పారటం మరొక ప్రయోజనకర అంశమని పేర్కొన్నారు. చెరువును పరిరక్షించుకుంటున్న విధానాన్ని, పూడికలు తీసి అభివృద్ధి చేసుకుంటున్నా వివరాలను గ్రామస్తులు కలెక్టర్ కు వివరించారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ చెరువును చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలనే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగిన విధంగా గ్రామస్తులు చర్యలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.

**మహిళలు గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి..**

మహిళలు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళలతో ముఖాముఖి మాట్లాడుతూ అక్షర ఆంధ్ర కార్యక్రమం, మనమిత్ర (వాట్సాప్ గవర్నెన్స్), స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు కావాలని ఇంటికి ఇల్లాలు అక్షర దీపం వెలిగించాలని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అవసరమగు సర్టిఫికెట్లు



పొందవచ్చని, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళవచ్చని, దీన్ని పెద్దఎత్తున ఉపయోగించుకోవాలని కోరారు. స్వయం సహాయక సఘాల మహిళలు తమ సమావేశ నిర్వహించుటకు భవనం మంజూరు చేయాలని కోరగా చర్యలు చేపడతామని చెప్పారు. పర్యటనలో భాగంగా తహసిల్దార్ కార్యాలయం, స్వర్ణ గ్రామ కార్యాలయం, జిల్లా శాఖ గ్రంధాలయ గ్రంథాలయమును సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి.శంకర్, తహసిల్దార్ క్షమారాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం రమేష్ బాబు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఆరమళ్ళ విజయ్ కుమార్, ఎడ్లపల్లి సత్యనారాయణ, మొట్ట చెరుకూరు సొసైటీ అధ్యక్షులు చిరుమామిళ్ల నరసింహారావు, టిడిపి యూత్ నేత చిరుమామిళ్ల మల్లికార్జునరావు (మల్లి), ఈవోపిఆర్డి జ్యోతి, ఎంపిటిసి సభ్యులు భీమినేని కోటేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరావు, కొత్తపల్లి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ జెట్టి సుబ్బారావు, మండల సర్వే వరప్రసాద్, వీడివో అబ్దుల్ రజాక్, మండల పరిషత్తు ఏవో సురేష్, గ్రంథాలయాధికారి నెమలిపురి కనకదుర్గ, వీఆర్వో కోటేశ్వరరావు, కొత్తపల్లి రామకృష్ణ, ఉపాధి హామీ పథకం ఏపీడి, గ్రామస్తులు, డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 136 మంది పిల్లలకు 30 మంది భోజనమా..?

### ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మార్చి 23,ప్రభాతవార్త :** పాఠశాలలో 136 మంది పిల్లలకుగాను కనీసం 30 మందికి కూడా సరిపోనంత భోజనం వండుతారా ? పిల్లల ఆకలి గురించి పట్టదా ? కొంచెమైనా మానవత్వం ఉందా ? వెంటనే ఇన్చార్జి ఎండీఎంను సస్పెండ్ చేయండి. రెండు రోజుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడండి. విద్యార్థులతో ఆటలాడితే సహించేది లేదు అంటూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ అన్నారు.

-పిల్లలపై కొంచెమైనా మానవత్వం లేదా.. ?
-ఎండీఎంను వెంటనే సస్పెండ్ చేయండి
-ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడండి
-విద్యార్థులకు ఇబ్బందులొస్తే సహించేది లేదు
-ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి





గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మహాకవి తిక్కన ఎస్ పీకే హెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే నసీర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ఎంత మంది హాజరయ్యానే అంశాలపై ఆరా తీశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును తెలుసుకునేందుకు వంట శాల వద్దకు వెళ్లారు. ఎంత మంది పిల్లలకు వంట చేస్తున్నారు ? ఎంత ఇండెంట్ తీసుకున్నారు ? ఇప్పటి వరకు ఎంత మందికి వంట పూర్తి చేశారు ? అంశాలపై ఎండీఎంను ప్రశ్నించారు. 136 మంది పిల్లలకు ఇండెంట్ తీసుకున్నట్లు ఎండీఎం చెప్పడంతో ఎమ్మెల్యే నసీర్ అవాక్కయ్యారు. అక్కడ కనీసం 30 మంది పిల్లలకు కూడా సరిపోని విధంగా ఆహారం తయారు చేయడంతో ఎమ్మెల్యే నసీర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా పిల్లలకు మీరు పెడుతున్న భోజనం అంటూ మండిపడ్డారు. వెంటనే మండల విద్యాశాఖాధికారిని పిలిపించి ఎండీఎంను సస్పెండ్ చేయాలని, పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న



భోజన పథకం నిర్వహణపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన సక్రమంగా లేదని, పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యా రంగం బలోపేతానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నారని, క్షేత్రస్థాయిలో వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించబోమని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలను తనిఖీ చేస్తానని, ఎలాంటి లోపాలు ఉన్నా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఉపాధ్యాయులు, అధికారులు, పని చేయాల్సి ఉంటుందని చెప్పారు.

## టెక్స్టైల్స్ దొంగతనం కేసును ఛేదించిన మంగళగిరి పోలీసులు

### -9 మంది అరెస్టు - రూ.45 లక్షల నగదు,-3 వాహనాలు స్వాధీనం

**మంగళగిరి, మార్చి 23, ప్రభాతవార్త :** మంగళగిరి రూరల్ పరిధిలో సంచలనం సృష్టించిన టెక్స్టైల్స్ సంస్థ దొంగతనం కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించిన పోలీసులు 9 మంది ఘరానా నిందితులను అరెస్టు చేసి రూ.45 లక్షల నగదు సహా మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు నార్త్ సబ్ డివిజన్



డీఎస్పీ మురళీకృష్ణ వెల్లడించారు..సోమవారం సాయంత్రం మంగళగిరి రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలోని మంగళగిరి టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఫిబ్రవరి 28, 2026న గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి మిషనరీని అపహరించిన ఘటనపై ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ టెక్స్టైల్ సంస్థను డాక్టర్ గోలి నాగశయనరావు తదితరులు ఇటీవల స్థాపించగా, స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి సుమారు రూ.24 కోట్ల రుణం తీసుకున్నారు. అనంతరం ఈఎంఐలు చెల్లించకపోవడంతో బ్యాంకు సంస్థను ఎన్పీఏగా ప్రకటించి, ఎన్సీఎల్టీలో కేసు నమోదు చేసింది. తదనంతరం సంస్థ సెక్యూరిటీ పర్యవేక్షణలో కొనసాగుతోంది.ఈ నేపథ్యంలో సంస్థలోకి చొరబడ్డ నిందితులు మిషనరీను అపహరించిన ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ ద్వారా నిందితులను గుర్తించారు. రూరల్ సీఐ బ్రహ్మయ్య, ఎస్సై వెంకట్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టి కోకాకోలా కంపెనీ పరిసరాల్లో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు గజ్జలకొండ గోపాల్ విదేశాలకు పరారైనట్లు తెలిపారు. అలాగే మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీఎస్పీ మురళీకృష్ణ వెల్లడించారు.కేసు ఛేదనలో సీఐ, ఎస్సైలు, ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, సిబ్బంది సమిష్టిగా కృషి చేసి కీలక పాత్ర పోషించారని డీఎస్పీ అభినందించారు.

## కారంచేడు ఎంపిడివో పై బాపట్ల కలెక్టర్ ఆగ్రహం

**రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన చేస్తున్న కారంచేడు ఎంపిడివోపై బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్కుమార్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం రేపల్లెలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి ఇంకా పరిష్కారం పొందని అర్జీలు అందడంతో సమీక్షించిన కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ లో కారంచేడు ఎంపిడివోను సంజాయిషీ కోరారు.సమస్యను పరిష్కరిస్తానని ఎంపిడివో సమాధానం చెప్పడంతో మీరు ఇప్పటిదాకా పడుకున్నారా అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.చీరాల మున్సిపాలిటీలో మూడు సమస్యలు పెండింగ్లో ఉన్నందున 48 గంటలల్లో పరిష్కరించాలని అక్కడి మున్సిపల్ కమిషనర్ను కలెక్టర్ వినోద్కుమార్ ఆదేశించారు.మండలాల వారీగా పెండింగ్లో ఉన్న అర్జీలను పరిష్కరించాలని ఆయన తెలిపారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న హోటల్ పై దాడి

**గుంటూరు క్రైమ్, మార్చి23,ప్రభాతవార్త:** గుట్టు చప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ హోటల్ పై టాస్క్ఫోర్స్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు.పోలీసుల కథనం ప్రకారం సోమవారం సాయంత్రం కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని, రైల్ పేట 2వ లైను, హోటల్ సుప్రీం ఇన్ నందు వ్యభిచారం జరుగుతున్నదని టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రాబడిన సమాచారాన్నిఎస్పి సీఐ 1 ఆదేశాల ప్రకారం టాస్క్ఫోర్స్ సీఐకి తెలియపరిచి కొత్తపేట ఎస్.ఐ సుబ్బారావు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి రైడ్ చేయగా 3 గురు మహిళలు,2 వ్యక్తులు,5 సెల్ ఫోన్లు సీజ్ చేశారు.తదుపరి విచారణ కొరకు కొత్తపేట పోలీస్ స్టేషన్ వారికి అప్పగించడం జరిగింది.

# పల్నాడు జిల్లా వార్త



## మీ ఇంటికి మీ డాక్టర్ మొబైల్ క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**నరసరావుపేట,మార్చి 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ఇంటి వద్దకే చేరవేసే లక్ష్యంతో"మీ ఇంటికి



మీ డాక్టర్" అనే వినూత్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్ల సోమవారం ప్రారంభించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో, ఆంధ్ర రాష్ట్ర శాఖ సహకారంతో మరియు ఆర్.ఈ.సి (ఖినిది) ప్రాజెక్ట్ సౌజన్యంతో ఈ మొబైల్ క్లినిక్ యూనిట్ వాహనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి రెడ్ క్రాస్ చైర్మన్ ఎమ్మార్ శేషగిరిరావు అధ్యక్షత వహించారు.కలెక్టర్ కృతిక శుక్ల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు, ముఖ్యంగా ఆసుపత్రులకు రాలేని వృద్ధులకు, గర్భిణీలకు మరియు చిన్నపిల్లలకు ఈ మొబైల్ క్లినిక్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. శిశు మరణాల రేటు , మాతృ మరణాల రేటు తగ్గించడం మరియు అంటువ్యాధుల నియంత్రణే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యమని ఆమె వివరించారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మెదరమెట్ల రామ శేషగిరిరావు మాట్లాడుతూ "వైద్య సదుపాయాలు అందని మారుమూల గ్రామాల ప్రజల కోసం ఈ మొబైల్ యూనిట్ ద్వారా ఒక డాక్టర్, నర్సు, ఫార్మసిస్ట్ మరియు డ్రైవర్‌తో కూడిన బృందం నేరుగా రోగుల వద్దకు వెళ్తుందన్నారు.ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, అవసరమైన మందులను కూడా అక్కడికక్కడే ఉచితంగా అందజేస్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కే.ఎం.ఎన్.వి. శ్రీనివాస గుప్తా, కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్ రెడ్డి , సెక్రటరీ డాక్టర్ చంద్రశేఖర్ , మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ బత్తుల మురళి , విన్సెంట్ పాల్, డాక్టర్ సృజనా , మరియు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

### -జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట,మార్చి 23 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం,



పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 109అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## కూటమితోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం సాధ్యం

**నకరికల్లు, మార్చి 23 ప్రభాతవార్త:** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నరసరావుపేటలోని అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే అరవిందబాబు ఎంతగానో పాటుపడుతున్నారని అంజుమన్ ఈ ఇస్లామియా కమిటీ అధ్యక్షులు షేక్. రహమత్ అలీ అన్నారు. సోమవారం అంజుమన్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రహమత్ అలీ మాట్లాడారు. ఎంతో కాలంగా నిలిచిపోయిన అంజుమన్ కాంప్లెక్స్ నిర్మాణం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు చొరవతోనే పూర్తికావస్తుందని తెలిపారు.



2018 లోనే నాటి రాష్ట్ర శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు 72 షాపుల నిర్మాణానికి 3 కోట్ల 40 లక్షలు శాంక్షన్ చేయించారని అన్నారు.ఎమ్మెల్యే అరవింద బాబు షాపుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఐదు నెలల కాలంలోనే దాదాపు 40 45 మందికి షాపులను కేటాయించడం జరిగిందన్నారు. గతంలో మసీదును పూర్తి చేయకుండా అరకొరగా చేసి వెళ్ళానన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మసీదు చుట్టూ ప్రహరీ గోడని నిర్మించి, మసీదుకు సంబంధించిన మిగతా అన్ని పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు, పలువురు ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డి శివమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ, ప్రముఖులు

**నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో సోమవారం పోతిరెడ్డి రామాంజనేయ రెడ్డి మాతృమూర్తి శివమ్మ పెద్దకర్మ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, ప్రముఖులు కపలవాయి విజయ్ కుమార్, డాక్టర్ నంద్యాల రాంప్రసాద్



రెడ్డి, మ్యాక్సీ కేర్ సాయి తిరుమల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీహర్ష, రిటైర్డ్ ఐటీసీ పర్సనల్ మేనేజర్ ఎస్ వి ఎస్ రామాంజనేయరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ యన్నం వెంకట నర్సిరెడ్డి లు పాల్గొని శివమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ శివమ్మ మృతి తీరని లోటు అన్నారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకున్నారు.

## భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ యువతకు ఆదర్శం

**వినుకొండ,మార్చి23,ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ యువతకు స్ఫూర్తిదాయకమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు అన్నారు. భగత్ సింగ్,రాజ్ గురు,సుఖదేవ్ 95వ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని శివయ్య



భవన్ నందు భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవ్ చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్,ఎఐఎస్ఎఫ్ నాయకులు మరియు బాబు,షేక్ కరీం,మహంకాళి మహేష్,నాగరాజు,వాసు,దేవేంద్ర,షాలెంరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

**ఈపూరు,మార్చి23,ప్రభాతవార్త:** శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24న మండలకేంద్రమైన ఈపూరు గ్రామంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. శివశక్తి ఫౌండేషన్, శంకర కంటి నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.



## ఉగాది పురస్కార గ్రహీతలను సన్మానించిన చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,మార్చి23,ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయిలో వినుకొండ నియోజకవర్గ కీర్తిని చాటిన ప్రతిభావంతులకు స్థానికంగా ఘన సన్మానం జరిగింది. ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఇరువురు ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీలో అవార్డు అందుకున్న మరో ఇద్దరు విజేతలను,ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వినుకొండలోని తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డులు 2026 కార్యక్రమంలో భాగంగా



ఈ సన్మానం జరిగింది. వెడ్డింగ్ ఫోటోగ్రఫీలో కేసనపల్లి సుబ్బారావు,ఆర్టిస్ట్ బొద్దుచర్ల ప్రసాదరావు, పెయింటింగ్ రంగంలో డా.వజ్రగిరి జస్టిస్,అంతర్జాతీయ స్థాయి ఫోటోగ్రఫీలో బ్రహ్మయ్య వంగపల్లిలు పురస్కారాలు పొందారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతాలను జీ.వీ ఆంజనేయులు శాలువాలతో సత్కరించి,ఎక్సలెన్స్ అవార్డులను అందజేశారు.

## పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై 'గరికపాటి' వ్యాఖ్యలు అనుచితం: డాక్టర్ గీతా హసంతి

**సత్తెనపల్లి, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రముఖ సాహితీవేత్త గరికపాటి మధ్యాహ్న భోజనం పథకంపై కొన్ని వ్యాఖ్యలు చేశారని, గత ప్రభుత్వంలో జగనన్నగోరుముద్ద పథకం కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోని డొక్కా సీతమ్మ పథకంపై వ్యాఖ్యలు చేయటం తగదని, పసిపిల్లలు, పేదవారి పిల్లలుకు అందించి మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి చేసిన వ్యాఖ్యలు అనుచితమని ప్రముఖ వైద్యురాలు, వైకాపా పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో అన్నదాన సత్రాలు పనిచేస్తున్నాయని అయితే వాటిపై గరికపాటి ఎందుకు ప్రశ్నించటం లేదన్నారు. కాగా నేడు పేద పిల్లలు తినే మధ్యాహ్న భోజనంలో పెట్టేటటువంటి కోడిగుడ్డుపై , అసలు అన్నం ఎందుకు పెట్టాలి, దుస్తులు ఎందుకు ఇవ్వాలి అని ప్రశ్నించారని అయితే పై వాటి విషయంలో గరికపాటి ఎందుకు ప్రశ్నించటం లేదని అన్నారు.



## ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి వేడుకలు

**మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్త:** స్థానిక అబ్దుల్ కలాం సేవాసమితి కార్యాలయంలో భగత్‌సింగ్ 93 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు. సేవాసమితి అధ్యక్షులు పాషావలి, చాకలి ఐలమ్మ సేవ సమితి అధ్యక్షులు మన్నెం పాండురంగారావులు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఆంగ్లేయుల బానిస బతుకుల నుంచి దేశానికి విముక్తి తీసుకురావడంలో ఉరికంభాన్ని సైతం భగత్‌సింగ్ లెక్కచేయలేదన్నారు. వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు అంజిబాబు, మను సహాయ కార్యదర్శి కాజా ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎహెచ్ పక్కన ఉన్న అక్రమణలు త్వరలో తొలగిస్తాం : ఎన్ఎహెచ్ పిడి పార్వతీశం

**యడ్లపాడు, మార్చి 23, ప్రభాతవార్త :** జాతీయ రహదారి పక్కన మరియు సర్వీస్ రోడ్డు వెంట ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించటం జరుగుతుందని నేషనల్ హైవే అధారిటీ పిడి పార్వతీశం తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాపురం, యడ్లపాడు, బోయపాలెం గ్రామాల వద్ద ఉన్న ఆక్రమణలు క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. సర్వీస్



రోడ్డు పక్కనే ఉన్న డ్రైనేజ్ పై ఉన్న అక్రమాలు ఎందుకు తొలగించట్లేదని హైవే సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తపరిచారు. వెంటనే సిబ్బందితో సర్వీసు రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఇందుకు అవసరమైతే పోలీస్ రెవిన్యూ సహాయం తీసుకొని వెంటనే తొలగించేందుకు రంగం సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలో సర్వీస్ రోడ్డు పక్కనే ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరణ చేయుటకు చర్యలు చేపడతామని అది పూర్తి అయితే సమస్యలన్నీ తీరుతాయని పాదచారులు కూడా ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీపై మూతలు ఉంచి నడిచేందుకు వీలుగా చేపడతామన్నారు. జాతీయ రహదారి యాక్సిస్ రోడ్డుగా రూపాంతరం చెందుతుందని ఇందుకు సంబంధించి పనులు ప్రారంభం కానున్నాయని, రెండు వైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధమైందన్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన సర్వేలు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా ప్రధాన సెంటర్ల వద్ద సర్వీస్ రోడ్డు వెంబడి చెత్తాచెదారం వేయటం మంచిది కాదని దీనిపై చర్యలు తీసుకుంటామని ఇందుకు సంబంధించిన బోర్డులను కూడా ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు దీనిపై అవగాహన కలుగజేయాలని స్థానిక అధికారులను కోరుతామన్నారు. ఎడ్లపాడు వద్ద సర్వే నిర్మించాలంటే కొన్ని న్యాయస్థానం అడ్డంకులు ఉన్నాయపి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపడతామని అవసరమైతే సుప్రీంకోర్టుకైన వెళ్లి కేసులపై స్టేలను వెకెయిట్ చేయించేందుకు చర్యలు చేపడతామన్నారు. జాతీయ రహదారిపై కానీ సర్వీసు రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ దీపాలు రాత్రి సమయాలలో నిరంతరం వెలిగేందుకు చర్యలు తీసుకుంటామని రానున్న వర్షాకాలంలో సమస్యలన్నీ పరిష్కరించేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. అయనతోపాటు జాతీయ రహదరి సిబ్బంది పాల్గొన్నారు.

## పిన్నెల్లిని కలిసిన కాసు

**మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వ బనాయించిన అక్రమ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదలైన సందర్భంగా పిన్నెల్లిని కలిసినట్లు కాసు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర



కార్యదర్శి, పెదకూరపాడు నియోజకవర్గ పరిశీలకులు యెనుముల మురళీధర్‌రెడ్డి, మాచర్ల నియోజకవర్గ పరిశీలకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు, గురజాల నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, గురజాల నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాలు పోస్టుల భర్తీ

### గురజాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి అపరంజిని జ్యోతి

**గురజాల, మార్చి 23 ప్రభాతవార్త :** సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాలు ఖాళీ ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నట్లు గురజాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి బి అపరంజని జ్యోతి సోమవారం తెలిపారు. మండలంలో రెండు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరు సహాయ కార్యకర్తలు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. గంగవరంలో 2, తేలుకుట్లలో 1 అంగన్‌వాడీ కార్యకర్తలు, తేలుకుట్ల, కొత్తఅంబాపురం, దైద సీతారామ కాలనీ, పులిపాడు, జంగమహేశ్వరపురంలలో సహాయకురాలు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దాచేపల్లి పట్టణంలో ఎస్టీ కాలనీ, మునగాల బజారు, ఏలియన్ పేట, కొత్తూరు, కాట్రపాడు, ముత్యాలంపాడు, రామాపురంలలో అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థి తప్పనిసరిగా వివాహితయై 35 యేళ్ల లోపు వయసు ఉండాలన్నారు. దరఖాస్తులను ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు శిశు అభివృద్ధి పథక కార్యాలయం ఐసీడీఎస్ ప్రాజెక్ట్, గురజాలలో అందించాలన్నారు.

## గణపవరం సి.ఆర్. కాలేజీ వద్ద రోడ్డుప్రమాదం

### -ముగ్గురికి తీవ్ర గాయాలు

**నాదెండ్ల, మార్చి 23, ప్రభాతవార్త:**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామ సమీపంలోని సి.ఆర్. కాలేజీ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగం, అజాగ్రత్త కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద వివరాలు: స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజాపాలెం నుండి గుంటూరు వైపు ఒక ద్విచక్ర వాహనం నెమ్మదిగా వెళ్తోంది. సరిగ్గా గణపవరం సి.ఆర్. కాలేజీ వద్దకు చేరుకోగానే, ముందు వెళ్తున్న ఒక ట్రాక్టర్ మలుపు తిరుగుతోంది. ఆ సమయంలో వెనుక నుంచి వస్తున్న వాహనదారుడు తన వేగాన్ని నియంత్రించుకోలేకపోయాడు. నియంత్రణ కోల్పోయిన సదరు వాహనం, అప్పటికే అక్కడ నెమ్మదిగా వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. క్షతగాత్రుల పరిస్థితి: ఈ ప్రమాదంలో రెండు వాహనాలపై ఉన్న వారు రోడ్డుపై పడిపోవడంతో వారికి తీవ్ర రక్తగాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, పోలీసులకు మరియు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన వారిని మెరుగైన చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల చర్యలు: సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అతివేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## చిలకలూరిపేటలో సంజీవ్ నగర్,ఆది ఆంధ్ర కాలనీలో కార్డన్ సెర్చ్

### - 25 బైకులు, 12 మారణాయుధాలు స్వాధీనం

**చిలకలూరిపేట, మార్చి 23, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకునరసరావుపేట డిఎస్పి హనుమంతరావు మీడియా సమావేశం నరసరావుపేట సబ్ డివిజన్ పరిధిలో కార్డన్



సెర్చ్‌చిలకలూరిపేట పట్టణంలోని సంజీవ్‌నగర్, ఆది ఆంధ్ర కాలనీల్లో సోమవారం తెల్లవారుజామున మా పోలీసులు భారీ స్థాయిలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారుతనిఖీల సమయంలో సరైన పత్రాలు లేని 26 మోటార్ సైకిళ్లను, 12 మారనాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నియోజకవర్గంలో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే ఇటువంటి తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారుకొద్ది నెలల్లో స్థానిక సంస్థలు జరిగే అవకాశం ఉంది కాబట్టి సమస్యాత్మక ప్రదేశాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించి అనుమానితులను, రౌడీషీటర్లను ,సస్పెక్లను కౌన్సిలింగ్ ఇచ్చి ఎలాంటి అలజడులు జరగకుండా చర్యలు చేపడుతున్నామని తెలియజేసిన డి.ఎస్.పిఎక్కువగా యువత గంజా ఎక్కువ వాడుతున్నారు అందుకోసం ఇలాంటి కార్డెన్ సెర్చ్ కార్యక్రమాలు చేపడుతూ ఉన్నామని తెలియజేశారుద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి



వాహనాలను నడపాలని, అలా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందిహెల్మెట్ ధరించడం వలన నీ పైన లారీ వెళ్లిన హెల్మెట్ పగలటం తలపై ఎలాంటి ప్రమాదం జరగకుండా హెల్మెట్ అనేది మిమ్మల్ని రక్షిస్తుందని, అలాగే సుప్రీంకోర్టు ,హైకోర్టు వారు కూడా హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రజలు హెల్మెట్ వాడకుండా అశ్రద్ధగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారు, దయచేసి హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించి మీరు ద్విచక్ర వాహనాలు నడపాలని తెలియజేసిన డిఎస్పిసంజీవ్ నగర్, ఆదిఆంధ్ర కాలనీలో ఏడుగురు సస్పెక్ట్ లు, ఐదుగురు రౌడీషీటర్లు ఉన్నారు వారి ఇళ్లల్లో తనిఖీలు చేయగా ఏడుగురు లో ఐదుగురు ఇళ్లలోనే ఉన్నారు మిగతా ఇద్దరు వారి పనులపై బైటికి వెళ్లి ఉన్నారుఐదుగురు లో సస్పెక్ట్ లకు ,రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చాము జాగ్రత్తగా ఉండాలని తెలియజేశాముచిలకలూరిపేట పట్నంలో ఎక్కడ గంజాయి, అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే అర్బన్ సీఐ రమేష్ కి సమాచారం తెలియజేసి శాంతి భద్రతలను కాపాడాలని తెలియజేస్తున్నాను నరసరావుపేటలో రాత్రి వేళలో నైట్ రైడ్ గురించి మీడియా వారు అడగ సంబంధించిన ఎస్ఐ ఆ బైక్ రేసింగ్ గురించి చూస్తున్నారని తెలియజేశారు .

## భగత్ సింగ్ ఆశయ సాధనకోసం కృషి చేయాలి

**చిలకలూరిపేట, మార్చి 23, ప్రభాతవార్త:** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు చెప్పారు. సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో నుంచి పూర్తిగా తొలగించడం కోసం కంకణం



కట్టుకుందన్నారు. గల్లీస్థాయిలో కూడా త్యాగాలు చేయనివాళ్లను ఢిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. భగత్ సింగ్ లాంటివారి చరిత్రలను ప్రచారం చేయడానికి పాలక ప్రభుత్వాలు జంకుతున్నట్లు చెప్పారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు, యువకులు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటోందని విమర్శించారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భగత్ సింగ్ ఇచ్చిన నినాదం ఇప్పటికీ వేల గొంతుల స్వరంగా మారు మోగుతోందని వివరించారు. ప్రజా భద్రత చట్టం, పారిశ్రామిక వ్యవహారాల చట్టాలు రెండూ ఆనాడు ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి వచ్చాయని, వాటికి నిరసనగా భగత్ సింగ్ పార్లమెంటులో పొగబాంబు విసిరాడని గుర్తు చేశారు.దేశ భక్తికి అసలు ప్రతిరూపం భగత్‌సింగ్ అని నేటి తరం యువత భగత్‌సింగ్ ఆశయ సాధనకు పాటు పాడాలని కోరారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి కె మల్లికార్జున్,నాయకులు పృథ్వీ, అనిల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారిని ఇష్టానుసారంగా మారుస్తున్నారు

**మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్త:** మాచర్లలో జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో అధికారులు ఇష్టానుసారంగా గుర్తులు చెరిపేసి మార్పులు చేస్తున్నారని చాకలి ఐలమ్మ సేవాసమితి వ్యవస్థాపులు మన్నెం పాండురంగారావు ఆరోపించారు. రాయవరం జంక్షన్ నుంచి చంద్రవంక రోడ్డు వరకు రోడ్డు సక్రమంగా కనబడాలి కానీ, ప్రస్తుతం ఉన్న రోడ్డును చూస్తుంటే ఎవరి ఒత్తిడికో లొంగిపోయి మార్పులు చేసి ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారన్నారు. హైవే రోడ్డు నిర్మాణ పనులు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తలొగ్గకుండా పనులు చేయాలన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు కార్యాలయంలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట సేవాసమితి సభ్యులు ఉన్నారు.



## స్వచ్ఛ రథాన్ని వినియోగించుకోవాలి



నిజాంపట్నం, మార్చి 23, ప్రభాతవార్త: మండల ప్రజల కోసం ప్రభుత్వం స్వచ్ఛరథం ఏర్పాటు చేసిందని ఎంపిడిఓ నాగలక్ష్మి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలు స్వచ్ఛరథాన్ని వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది టి లక్ష్మీకాంతమ్మ ,రామకృష్ణ, సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## అతివేగం ప్రమాదకరం



నిజాంపట్నం, మార్చి 23, ప్రభాతవార్త: వాహనాలను అతివేగంగా నడపటం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అడవులదీవి ఎస్ఐ రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని కూచినపూడిలో వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను వేగంగా నడపరాదన్నారు. మోటార్ వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపర చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలకు చలానా విధించారు.

## చిరుప్రాయంలోనే చిత్రకళా విన్యాసం!

### కలెక్టర్ వినోద్ కుమార్ ముఖచిత్రాన్ని గీసిన మూడవ తరగతి విద్యార్థి



బాపట్ల, మార్చి23, ప్రభాతవార్త: అతనో మూడవ తరగతి విద్యార్థి.. వయసు చిన్నదైనా ఆ చిన్నారి చేతిలో ఒదిగిన పెన్సిల్ మాత్రం అద్భుతాలను ఆవిష్కరిస్తోంది. సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు ఎవరి ముఖచిత్రాన్నైనా ఇట్టే కాగితంపై దించేస్తూ అందరినీ అబ్బురపరుస్తున్నాడు బాపట్ల పట్టణానికి చెందిన అక్కి శ్రీరామ్ రిషిత్ యాదవ్. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ బి. వినోద్ కుమార్‌ను కలిసిన రిషిత్, స్వయంగా తానే గీసిన కలెక్టర్ ముఖచిత్రాన్ని ఆయనకు బహూకరించి ప్రశంసలు అందుకున్నాడు. బాపట్ల పట్టణం శృంగారపురానికి చెందిన అక్కి శ్రీను యాదవ్, రేవతి దంపతుల కుమారుడైన రిషిత్ యాదవ్ స్థానిక జేమ్స్ హైస్కూల్‌లో చదువుతున్నాడు. పాఠశాల పాఠాలతో పాటు చిత్రకళపై ఉన్న మక్కువతో పెన్సిల్ స్కెచింగ్, కలర్ డ్రాయింగ్స్‌లో శిక్షణ పొందుతున్నాడు. రిషిత్ గీసిన చిత్రాల్లో భావ వ్యక్తీకరణ, కళ్ళలోని జీవం చూస్తుంటే.. అనుభవం ఉన్న చిత్రకారులు గీసినట్లుగా ఉండటం విశేషం. ప్రముఖుల ఫోటోలను చూసి అచ్చు గుద్దినట్లుగా దించేయడం ఈ చిన్నారి ప్రత్యేకత. రిషిత్ తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తమ కుమారుడికి చిన్నప్పటి నుండే బొమ్మలు గీయడం అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. రోజూ కొంత సమయాన్ని కేటాయించి డ్రాయింగ్ సాధన చేసేవాడని, జేమ్స్ స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు కూడా అతనిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. సరైన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయిలో రాణించాలి: కలెక్టర్ బి. వినోద్ కుమార్చిన్నారి రిషిత్ తన ముఖచిత్రాన్ని గీసి బహూకరించడం పట్ల కలెక్టర్ వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. "చిన్న వయసులోనే ఇంతటి ఏకాగ్రతతో, అద్భుతంగా చిత్రాలు గీయడం అభినందనీయం. రిషిత్ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలి" అని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిలోనూ ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించారు

## పిజిఆర్ఎస్‌కు 238 అర్జీలు



రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: రేపల్లె పట్టణంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజలు 238 అర్జీలను బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు అందజేశారు.ప్రజల నుంచి అందిన అర్జీలను పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు.మధ్యాహ్నం 1 గంట వరకు అర్జీలను రేపల్లెలో స్వీకరించడం జరిగిందని తాను వేరే కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉన్నందున మిగిలిన ప్రజలు మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అర్జీలను అందజేయాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, డిఆర్‌వో గంగాధర్‌గౌడ్, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం : కలెక్టర్ వినోద్‌కుమార్

రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: ప్రముఖ సంఘ సంస్కర్త,శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి కార్యక్రమాన్ని పండుగగా నిర్వహించాలని



ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో నాడు విద్య,హక్కుల కోసం పోరాటం చేసి శెట్టిబలిజ సామాజికవర్గ అభ్యున్నతికి,ఐక్యతకు పాటుపడిన వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ స్పష్టం చేశారు.సోమవారం పట్టణంలోని శ్రీ పత్తిపాటి సీతారామయోగిని,శ్రీమతి పాలాటి రాజ్యలక్ష్మి స్మారక కళ్యాణ మండపంలో జిల్లా వెకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రముఖులకు ప్రభుత్వం తగిన గుర్తింపునివ్వడం విశేషమన్నారు.రేపల్లె నియోజకవర్గ తెదేపా సీనియర్ నేత అనగాని శివప్రసాద్ ప్రసంగిస్తూ 18వ శతాబ్దంలోనే శెట్టిబలిజలు ఎదుర్కొంటున్న సామాజిక,ఆర్థిక ఇబ్బందులను గుర్తించిన దొమ్మేటి వెంకటరెడ్డి సంఘటితంగా మెలిగేందుకు సంఘాలను స్థాపించడం అభినందనీయమన్నారు.విద్య,వయోజన విద్యను ప్రోత్సహించడం విశేషమనా న్నరు.వెంకటరెడ్డి సేవలకు ప్రోతా స్హకంగా వారికిచ్చే గౌరవసూచకంగా ప్రతి సంవత్సరం మార్చి 23వ తేదీ జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వాన్ని అభినందించాలని అనగాని శివప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో జి.గంగాధర్,ప్రత్యేక కలెక్టర్ లవన్న,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ,డిఎల్‌పిఎల్ ప్రభాకరరావు,పౌరసరఫరాల శాఖ డిఎం శ్రీలక్ష్మి,బిసి సంక్షేమశాఖ అధికారి నాగేశ్వరరావు,సాంఘిక సంక్షేమశాఖన డిడి సత్యనారాయణ,జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి విజయనిర్మల,మార్క్‌ఫెడ్ డిఎం కరుణశ్రీ,డిఆర్‌డిఎ,డ్వామా,ఐసిడిఎస్,గృహ నిర్మాణ సంస్థ పి.డిలు బి.సింగయ్య, విజయలక్ష్మి,రాధమాధవి, వెంకటేశ్వరరావు,ప్రభుత్వ శాఖల జిల్లా,డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వండి.!

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 35 అర్జీల స్వీకరణ

బాపట్ల,మార్చి 23, ప్రభాతవార్త: పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుల్లో ముఖ్యంగా మహిళలకు సంబంధించిన అంశాలపై అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అధికారులను



ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఖ్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీకరించారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన 35 మంది అర్జీదారులు తమ గోడును ఎస్పీకి వినిపించుకున్నారు. ఇందులో ప్రధానంగా కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు మరియు ఆర్థిక మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.భార్యాభర్తల మధ్య తలెత్తే వివాదాల్లో తొలుత ఇరుపక్షాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఎస్పీ సూచించారు. సయోధ్య కుదిర్చేందుకు ప్రయత్నించాలని, ఒకవేళ రాజీ సాధ్యం కాని పక్షంలో చట్టపరమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల నివేదికలను ఎప్పటికప్పుడు జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి.జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఎస్ఐ లక్ష్మీరాజ్యం మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంకులో రక్త సేకరణ పెంచాలి : కలెక్టర్ వినోద్‌కుమార్

రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: రేపల్లెలోని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తం సేకరణ కార్యక్రమం ముమ్మరం చేయాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ చెప్పారు.సోమవారం పట్టణంలోని 30 పడకల వైద్యశాల ప్రాంగణంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు కార్యాలయాన్ని సందర్శించారు.బ్లడ్ బ్యాంకు విభాగాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ పేద ప్రజలకు తక్కువ ధరకే రక్తం అందించాలని సూచించారు.అని న్న గ్రూపుల రక్తం అందుబాటులో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన,రేపల్లె తహశీల్ధార్ ఎం.శ్రీనివాసరావు,రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ బి.ఎస్.నారాయణభట్టు,రేపల్లె ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ వసంతం వీరరాఘవయ్య,నిజాంపట్నం రెడ్‌క్రాస్ ఛైర్మన్



కాశేపల్లి గౌరీశంకర్,రేపల్లె ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.పృథ్వీగణేష్, రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు సత్యప్రసాద్,కరీముల్లా,బ్లడ్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బ్రహ్మంగారి తిరుణాల మహోత్సవం



కర్లపాలెం, మార్చి 23, ప్రభాతవార్త: కర్లపాలెం మండలం ఎట్రా వారి పాలెం గ్రామంలో సోమవారం ఘనంగా శ్రీ బ్రహ్మంగారి తిరునాళ్ల మహోత్సవం ఘనంగా నిర్వహించారు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు మొక్కుబడులు తీర్చుకోవడానికి ఈ తిరునాళ్లకువిచ్చేశారు. స్థానికులు మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి. శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు .సర్పంచ్ చీరాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్న ఈ తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరిగింది. జాతీయ రహదారి వద్ద నుంచి గుడి వరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. ఈ తిరునాళ్లకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై రవీంద్ర తెలిపారు. మొత్తం ఐదుగురు ఎస్సైలు, ఒక సీఐ, ఒక డిఎస్పి, 55 మంది సిబ్బందిని ఈ బందోబస్తు కోసం పోలీసు ఉన్నత అధికారులు కేటాయించినట్లు ఆయన వివరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ యువతను అలవించింది. మాజీ సర్పంచ్ చీరాల సత్యనారాయణ రెడ్డి గ్రామస్తులు ఈ తిరునాళ్లకు అన్ని ఏర్పాట్లు చేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కుబడులు తీర్చుకున్నారు

## విద్యుత్ డివిజనల్,మోటారు వాహనాల తనిఖీ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రేపల్లెలో విద్యుత్ డివిజనల్,మోటారు వాహనాల తనిఖీ కార్యాలయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని



సోమ వారం రేపల్లె లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద కుమార్‌కు రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సి.వి.మోహనరావు అర్జీ అందజేశారు. చీరాల,బాపట్ల రెవెన్యూ డివిజనల్ కేంద్రాలలో మాదిరిగా రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఆ రెండు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పడి 4 సంవత్సరాల కాలమైనందున స్పందించాలన్నారు.విద్యుత్ బిల్లుల్లో తేడాలు ఉన్నా విద్యుత్ సరఫరా నిలుపుదల జరిగినా మీటర్ ఆగిపోయినా మీటర్ టెస్టింగ్ కోసం ఇతర సమస్యల పరిష్కారం కోసం రేపల్లో రెవెన్యూ డివిజనల్ పరిధిలోని ప్రజలు బాపట్లకు వ్యయప్రయాసలను భరిస్తూ వెళ్ళాల్సి వస్తున్నదని కలెక్టర్ దృష్టికి మోహనరావు తీసుకువచ్చారు.రేపల్లె రెవెన్యూ డివిజనల్ పరిధిలో 10 వేల మోటారు

వాహనాలు ఉన్నాయని వాహనాల వెరిఫికేషన్,ఫిట్‌నెస్ సర్టిఫికెట్,ఎల్ఎల్ఆర్ ,డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం బాపట్ల వెళ్ళాల్సి వస్తున్నదని ఆయన వివరించారు.ప్రతి చిన్న పనికి రేపల్లె మండలంలోని లంకెవానిదిబ్బ, కొల్లూరు మండలంలోని లంకగ్రామాల నుండి బాపట్లకు వెళ్ళాలంటే నేరుగా రైలు సౌకర్యం లేదన్నారు.బాపట్ల వెళ్ళేందుకు 70 కి.మీ నుండి 100 కి.మీ దూరం బస్సులలో ప్రయాణించాల్సి వస్తున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.3 గంటల నుండి 4 గంటల సేపు బస్సులలో ప్రయాణించాల్సి వస్తున్నదని చెప్పారు.రేపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలు ఒక రోజు పని సమయాన్ని బాపట్ల వెళ్ళి వచ్చేందుకు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. శారీరక, మానసిక, ఆర్థికపరమైన ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నందున సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్‌ను సి.వి .మోహన రావు కోరారు. సమస్యలను పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ స్పష్టం చేశారు.

## అంబేద్కర్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయించాలి

రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో రహదారుల భవనాల శాఖ కార్యాలయం పక్కనే ప్రభుత్వ నిధులతో జరుగుతున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు 80 శాతం మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన పనులను శరవేగంగా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు సోమవారం జై భీమ్‌రావు భారత్ పార్టీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.ఈ భవనం



ప్రారంభమైతే రేపల్లె,వేమూరు నియోజకవర్గాలకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు తక్కువ ఖర్చుతో కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వెసులుబాటు లభిస్తుందని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నిధులు మంజూరు కాలేదని ఐదు దశాబ్ధాల దళితుల చిరకాల వాంఛగా అంబేద్కర్ భవనం మిగిలిందని తెలిపారు.రేపల్లెలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయింపు వ్యవహారం రెండున్నర సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉందని ప్రతినిధులు చెప్పారు.చెరుకుపల్లి మండలంలోని ఆరుంబాక పంచాయతీ పరిధిలో మాజీ ఎంపి జె.డి.శీలం కేటాయించిన నిధులతో నిర్మించిన అంబేద్కర్ భవనం సామాజిక పరివర్తన కేంద్రంను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఆ ప్రాంతంలోని ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ,పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పి.వినోద్‌కుమార్,దళిత రాజ్యం సేవా సంఘం సభ్యులు వేము బుల్లిబాబు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత వాహనంపై మైకు కట్టి..పన్ను వసూళ్లకు ఎంపీడీవో బరిలోకి..!

కర్లపాలెం, మార్చి 23, ప్రభాతవార్త: మండలంలో వంద శాతం ఇంటి పన్ను వసూలు లక్ష్యంగా ఎంపీడీవో శ్రీనివాసరావు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సోమవారం ఆయన స్వయంగా తన సొంత వాహనానికి



మైకు అమర్చుకుని, పేరలి పంచాయతీ వీధుల్లో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధి చెందాలంటే ప్రజలు బాధ్యతగా పన్నులు చెల్లించాలని ఆయన పిలుపునిచ్చారు.

**మండలంలో పన్ను వసూళ్ల పరిస్థితి:**మండలంలోని మొత్తం 20 పంచాయతీలకు గాను, ప్రస్తుతం పరిస్థితి ఇలా ఉంది:వంద శాతం వసూలైనవి: 07 పంచాయతీలు.70 శాతం మాత్రమే పూర్తయినవి: 13 పంచాయతీలు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల ఆఖరు నాటికి మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ 100 శాతం పన్ను వసూళ్ల పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని చేరుకోవాలని స్పష్టం చేశారు. ఇంటి పన్నులు సకాలంలో వసూలు అయినప్పుడే గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు సాధ్యమవుతాయన్నారు.ఎంపీడీవో స్వయంగా రంగంలోకి దిగి మైకు ద్వారా ప్రచారం చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది

## బాలుడితో అక్షరాభ్యాసం చేయించిన కలెక్టర్



రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: రేపల్లె పట్టణంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రేపల్లె ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు వాగోలు బాబూరావు మనవడు,దోవ రాజేష్ శ్రావ్యల తనయుడు ఏడ్రియన్ జో అక్షరాభ్యాస కార్య క్రమాన్ని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు.విద్యారంగంలో రాణించాలని ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భావన,డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి,జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎవో మల్లికార్జునరావు,రేపల్లె ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ రాచాబత్తుని శ్రీనివాసరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ కనపర్తి వెంకయ్య,కార్యదర్శి ఆళ్ళ మోషె,జర్నలిస్టులు డి.కోటేశ్వరరావు, శివరామకృష్ణ,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రామాలలో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయటం అభినందనీయం

కర్లపాలెం. మార్చి 23. ప్రభాతవార్త: బాపట్ల ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజి ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు నల్ల మోతు వారిపాలెం గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక




పాఠశాల వద్ద గ్రామ సర్పంచ్ మాద సుబ్రహ్మణ్యం అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. అలాగే మొబైల్ కూడా పరిమితంగా వినియోగించాలని.. మొబైల్లో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ అదేపనిగా చూడటం వలన మొబైల్ కి అలవాటు పడి విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని చెప్పారు. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులు సాధించి ప్రయోజకుల అవ్వాలని చెప్పారు.గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థులు గ్రామంలో సర్వే నిర్వహించేటప్పుడు పరిసరాల పరిశుభ్రత తో పాటు అంటువ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ హిమబిందు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొమ్మినేని కృష్ణకుమారి, గరిగంటి కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకుంఠపురం దేవస్థానం హుండీ లెక్కింపు

తెనాలి మున్సిపాలిటీ మార్చి23(ప్రభాతవార్త):తెనాలి పట్టణంలోని వైకుంఠపురం లో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించారు. జ్యుయలరీ వెరిఫికేషన్ అధికారి,సహాయ కమీషనర్ గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో, గత మూడు నెలల ఐదు రోజులకు రు.50, 79,340 నగదు, బంగారం 61 గ్రాముల 400 మిల్లీలు, వెండి 745 గ్రాములు, అన్నదానం హుండీ ద్వారా రు. 91,081 ల నగదు ఆదాయం గా వచ్చిందని, ఆలయ సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి మంతెన అనుపమ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లెక్కింపులో చెంచుపేట కు చెందిన, ఏపిసిఓబి బ్యాంక్ సిబ్బంది,భారత్ సౌట్స్ గైడ్స్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



## సజావుగా 10 పరీక్షలు : జిల్లా డిఇవో సలీం భాషా



కొల్లిపర, మార్చి 23, ప్రభాతవార్త: పదో తరగతి పరీక్షలలో భాగంగా సోమవారం గణితం పరీక్షను దృష్టిలో ఉంచుకుని ఆరు కేంద్రాలను తనిఖీ చేసినట్లు గుంటూరు జిల్లా డిఇవో షేక్ సలీం భాషా చెప్పారు.సోమవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సక్రమంగా పరీక్షలు రాస్తునా న్నరని చెప్పారు.రంజాన్ సందర్భంగా వాయిదా పడిన పరీక్ష ఏప్రిల్ 2వ తేదీ జరుగుతుందని ఆయన తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 28 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఆయన వివరించారు.విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.149 పరీక్షా కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు లేవని షేక్ సలీం భాషా తెలిపారు.

## జర్నలిస్టులకు నివేశన స్థలాలు పంపిణీ చేయాలి

రేపల్లె, మార్చి 23, ప్రభాతవార్త: అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేయాలని,రేపల్లెలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని,జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌కు రేపల్లె తాలూకా ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ప్రతినిధులు అర్జీ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సూచనలను పరిశీలిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రేపల్లె ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ఆర్.శ్రీనివాసరావు, అధ్యక్ష కార్యదర్శులు వాగోలు బాబూరావు, ఎ.మోషే,వర్కింగ్ ప్రెసిడెంట్ కనపర్తి వెంకయ్య, శివరామకృష్ణ,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రేపల్లె, మార్చి 23, (ప్రభాతవార్త):** వేసవిలో అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట చెప్పారు.సోమవారం రేపల్లె పట్టణంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటల



నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలు ఎండలో తిరగకూడదని చెప్పారు.ఎండలు తీవ్రంగా ఉంటాయని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.నీరు,మజ్జిగ,కొబ్బరి నీరు వంటి ద్రవాలు ఎక్కువగా తీసుకుంటుండాలని చెప్పారు.ఆర్టీసీ,రైల్వే స్టేషన్, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని ఆమె సూచించారు.ఒఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత ప్రభుత్వ శాఖల అధికారులు,సిబ్బందిపై ఉందని తెలిపారు.శరీరంపై తేలికపాటి,పలుచని రంగుల దుస్తులు మాత్రమే ధరించాలని చెప్పారు.తలపై గొడుగు,టోపీ,వస్త్రం వంటి వాటివి ధరించాలని ఆమె సూచించారు.తలనొప్పి,తల తిరగడం,జ్వరం తీవ్రత వంటి లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యశాలకు వెళ్ళాలని జెసి భావన తెలిపారు.వడదెబ్బ నివారణకు సంబంధించి అవగాహన కల్పించేందుకు జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరపత్రాలు,ప్రచార కార్యక్రమాల పోస్టర్స్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్,జాయింట్ కలెక్టర్ భావన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో జి.గంగాధర్ గౌడ్,డిప్యూటీ కలెక్టర్ లవన్న,డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమనికి తెలుగుదేశం కట్టుబడివుంది : పట్టణ అధ్యక్షులు ఖుద్దుస్

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి23,(ప్రభాతవార్త):** ముస్లిం ఆడపడుచుల చదువుల కోసం శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తన వంతుగా లక్ష రూపాయలు మదర్సా కు పంపడం జరిగిందని పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ తెలిపారు.సోమవారం స్థానిక రామలింగేశ్వరపేట లోని టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి, శాసన మండలి సభ్యులు, తెనాలి టిడిపి ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పంపిన లక్ష రూపాయల చెక్కును మదర్సా పెద్దలకు అందించారు.ఈ సందర్భంగా ఖుద్దూస్ మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నంత వరకు గెలుపోటములకు సంబంధం లేకుండా ప్రతి ఏటా తెనాలి మదర్సా కు లక్ష రూపాయలు విరాళం ఇస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఈ సంవత్సరం కూడా తను రంజాన్ రోజు రాలేకపోయినా ఈరోజు పంపడం జరిగిందని తెలిపారు.అదే సందర్భంలో ఆ అల్లాహ్ దయ ఆయన,ఆయన కుటుంబం పై



నిరంతరం ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మొహిద్దీన్,పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని,టీడీపీ నేతలు షేక్ నాసర్,షేక్ మస్తాన్,నాగూర్,పఠాన్ ఫిరోజ్ ఖాన్, సుభాని,మరియు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# అమరత్వం పొందే బాటను ఆవిష్కరించిన అద్భుత దీప్తి శ్రీరామచంద్రుడు

## రామాయణ ప్రవచన సుధాకర డాక్టర్ మైలవరం



**తెనాలి టౌన్, మార్చి23,(ప్రభాతవార్త):** అమరత్వం పొందే బాటను ఆవిష్కరిం చిన అద్భుత దీప్తి శ్రీరామచంద్రమూర్తి అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త రామాయణ ప్రవచన సుధాకర డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు పేర్కొన్నారు స్థానిక సహకార బ్యాంకు ప్రాంతంలోని రామాలయం వద్ద నిర్వహిస్తున్న వార్షిక 94వ వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కార్మిక కార్యక్రమంలో మైలవరపు రామాయణ వైశిష్ట్యాన్ని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవుడు భౌతికమైన సామాజికమైన విలువలలో కొట్టుకుపోకుండా వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా కాపాడడానికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి శ్రీరాముడు అని అన్నారు ఏ వ్యక్తి అయినా తనకు తానుగా పరీక్ష పెట్టుకొని ఏ విధంగా ఉన్నామో చూసుకోవలసిన దర్పణం రామావతారం అన్నారు తన జీవితం ద్వారా మానవాళికి ఆధ్యాత్మిక ధార్మిక నైతిక వెలుగులను అందించి అమరత్వం పొందే పాటను ఆవిష్కరించిన మహనీయుడు అన్నారు ఆ పురాణ పురుషుని గాథ రామాయణమని అటువంటి రామ నామాన్ని రామచరితాన్ని రామాయణంలోని పాత్రల విశిష్టతను తెలుసుకున్నాడు వ్యక్తి జీవితంలో పరిపక్వత ఏర్పడుతుందన్నారు వాల్మీకి ద్వారా చిత్రీకరించిన ప్రతి పాత్ర ఆదర్శవంతమైనది అన్నారు రామాయణం ఒక కుటుంబానికే కాదు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

# రాజ్యాంగ ఫలాలు అందరికి దక్కాలి

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి23,(ప్రభాతవార్త):** మన తెనాలి పట్టణం గొప్ప చరిత్ర కలిగిన పట్టణం. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఈరోజుకు 79 సంవత్సరాలు అవుతున్నాయి. మన దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు అవుతోంది. అదే విధంగా తెనాలి మున్సిపాలిటీ ఏర్పడి 117 సంవత్సరాల గణనీయమైన చరిత్రను పూర్తి చేసుకుంది.బ్రిటీష్ కాలం నుంచే తెనాలి పట్టణం కళల్లో, వ్యాపారంలో, విద్యలో, సామాజిక అవగాహనలో, రాజకీయ చర్చల్లో ముందుండే పట్టణంగా పేరు తెచ్చుకుంది.



ఈ పట్టణాన్ని ప్రేమతో "ఆంధ్ర పారిస్" అని కూడా పిలిచే గౌరవం మనందరికీ తెలిసిందే.అయితే ఇంత గొప్ప చరిత్ర ఉన్న తెనాలి మున్సిపాలిటీలో ఇప్పటికీ కొన్ని కులాలకు మున్సిపల్ చైర్మన్ పదవి దక్కకపోవడం ఒక విచారకరమైన విషయం. ఇది కేవలం ఒక కులానికి సంబంధించిన సమస్య కాదు ఇది ప్రజాస్వామ్యంలో సమాన అవకాశాలు అందరికీ రావాలి అనే సూత్రానికి సంబంధించిన విషయం.మన రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించాలనే గొప్ప భావనతో రూపొందించబడింది. కానీ స్థానిక పరిపాలనలో ఇప్పటికీ కొన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లేకపోవడం గురించి మనం ఆలోచించాల్సిన సమయం వచ్చింది.ఈ నేపథ్యంలో, రేపు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఇప్పటివరకు ప్రాతినిధ్యం పొందని కులాలకు అవకాశం ఇవ్వాలని మేము ఈరోజు సబ్ కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం అందజేశాము. మా అభ్యర్థనను వారు పరిశీలిస్తామని తెలిపారు.మా ఉద్దేశ్యం ఎవరికైనా వ్యతిరేకంగా మాట్లాడటం కాదు. సమానత్వం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టే దిశగా ముందడుగు వేయాలని మాత్రమే మేము కోరుకుంటున్నాం.తెనాలి ప్రజలందరికీ మా విజ్ఞప్తి మన పట్టణ చరిత్రకు తగిన విధంగా సమాన ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం సాధించే దిశగా కలిసి ఆలోచిద్దాం. భవిష్యత్తులో ప్రతి వర్గానికి అవకాశం వచ్చే విధంగా ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరుద్దాం అని ఉద్దేశ్యం మాత్రమే.ఈ కార్యక్రమంలో కారుమంచి సునీల్ సందీప్,వంపుగాని గురవయ్య, బొనిగల ప్రదీన్,తమణం భూషణం,వాల్మీకి బాబీ మనికాంత్,జిడుగు చిన్న,కంచర్ల సుమంత్ పాల్గొన్నారు.

# దళిత యువకుని అంత్యక్రియలను అడ్డుకోవటం దుర్మార్గం

**తెనాలి టౌన్, మార్చి23,(ప్రభాతవార్త):**
స్థానిక బాలాజీ రావు పేట లోని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక సేవా ట్రస్ట్ కేంద్ర కార్యాలయం నందు పత్రికా విలేకరుల సమావేశం జరిగినది ఈ సమావేశంలో ముఖ్యంగా రెండు అంశాల గురించి చర్చించి వాటిని ఖండించడం జరిగింది గత కొన్ని రోజుల క్రితం మన ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రెండు కీలక పరిణామాలు మనం వాటిని



చర్చించి ఉన్నట్లయితే మొదటగా కోనసీమ అంబేద్కర్ జిల్లా లో జరిగినటువంటి పి గన్నవరం నియోజకవర్గం కుందానపల్లి గ్రామంలో మరణించిన దళిత యువకుడు కాట్రు శ్రీనివాసరావు భౌతికకాయాన్ని స్మశాన వాటిక తీసుకెళుతుంటే అడ్డగించినటువంటి అక్కడ ఉన్నటువంటి అగ్రవర్ణాల వారు మరియు రెండవ అంశము పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రవచనాలు చెప్పే అటువంటి పెద్దలు గరికపాటి నరసింహారావు గారు స్కూల్ విద్యార్థులు పట్ల చూపించినటువంటి వివక్షతను ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్యవేదిక పూర్తిగా ఖండించినది ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు అక్కిదాసు కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పైబడిన ఇప్పటికీ కుల వివక్షత కు పేదలు బలహీన వర్గాల వారు గురి అవ్వటం చాలా విచారకరమని తమ ఆవేదనలను వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో షేక్ దుబాయ్ బాబు బండ్లమూడి నాని కుర్ర జస్వంత్ యాదవ్ కనపర్తి శశికుమార్ నల్లగండ్ల రవిచంద్ర గొల్ల సందీప్ నిట్ట బాల అమర్తలూరు సీమోను పెదలంక వెంకటేశ్వరరావు పినపాటి రవికిరణ్ శీలం సొంటి సాయి వీరబాబు మరియు తదితర ప్రజా సంఘాల నేతలు పాల్గొని జరిగిన చర్యలను తీవ్రంగా ఖండించారు.

# గ్యాస్ పంపిణీ సక్రమంగా నిర్వహించాలి : సిపిఎం విజ్ఞప్తి

**తెనాలి టౌన్, మార్చి23,(ప్రభాతవార్త):** ఎల్పిజీ గ్యాస్ సకాలంలో సక్రమంగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించి న సిపిఎం బృందం. తెనాలి పట్టణంలో గ్యాస్ వినియోగదారులు ఆయిల్ కంపెనీలకు గ్యాస్ బుకింగ్ కోసం ఫోన్ చేస్తే వారు స్పందించడం లేదని ఒక వేళ స్పందించి న రిజిస్టర్ చేసుకుని రెండు వారాలు గడిచినా గ్యాస్ డెలివరీ చేయుట లేదని సిపిఎం తెనాలి పట్ట ణ కార్యదర్శి కే .బాబూప్రసాద్ అన్నారు. మొదటి మూడు రోజులు సమయం పడుతుందని తరువాత వారం రోజుల సమయం పడుతుందని తరువాత పది రోజుల సమయం పడుతుందని



ఆయిల్ కంపెనీల డీలర్ల కార్యాలయంలో చెబుతున్నారు వున్నారు అని చెప్పారు. పది రోజులు గడిచినా తరువాత కూడా ఆయిల్ కంపెనీల నుండి లోడ్ రాలేదని చెబుతున్నారు అని అన్నారు కేంద్ర రాష్ట్ర మంత్రులు గ్యాస్ కు యెటువంటి కొరత లేదని, గ్యాస్ సరఫరా కు కూడా యెటువంటి అవరోధం వుండదానికి వీలు లేదని హామీలు ఇచ్చారని వాస్తవ పరిస్థితి ఆ విధంగా లేదని చెప్పారు. పౌర సరఫరాల శాఖ అధికారులు జోక్యం చేసుకుని సకాలంలో, సక్రమంగా సీరియల్ ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించి క పోతే ప్రజలు అర్ధాకలి తో ఇబ్బందులు ఎదుర్కొంటు వ్వు డ వలసి వస్తుందని తెలిపారు. అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని స్పందించాలని కోరారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్..హుస్సే న్ వలి , పి.రాజ శేఖర్ పాల్గొన్నారు.

# వరికుప్పద దగ్ధం



**పొన్నూరు, మార్చి 23,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని నందూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాధవరెడ్డి శ్రీనివాసరావుకు చెందిన రెండెకరాల వరికుప్పను గుర్తి తెలియని వ్యక్తులు తగులబెట్టారు. చాలా మంది రైతులు ఇటీవల వరి కోతలు కోసి ధాన్యం ధర ఆశించిన మేర లేకపోవడంతో పొల్లాల్లోనే వరి కుప్పలను వేశారు. అయితే ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వరికుప్పకు నిప్పుపెట్టి తగులబెట్టారు. భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని పలువురు రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# రూ.10.99లక్షలు హుండీ ఆదాయం

## -కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్

పొన్నూరు, మార్చి 23,(ప్రభాతవార్త): పట్టణంలో కొలువై ఉన్న శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివార్ల దేవాలయంలో స్వామివార్లకు భక్తులు సమర్పించిన కానుకలను



సోమవారం లెక్కించారు. దేవాలయ ప్రాంగణంలోని వివిధ ఉపాలయాల్లో ఉన్న హుండీలను తెరచి భక్తులు, అధికారుల సమక్షంలో లెక్కించారు.రూ.10,99,325 ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. బాపట్ల దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.గోపినాథ్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ గుప్తా, సభ్యులు కత్తుల రవికిరణ్, టి.శ్రీలక్ష్మి, కె.మాధవి, కలపాల విజయలక్ష్మి, ఏ.వాసంతి తదితరులున్నారు.

# భాషా భావాల ఆధారంగా వక్తిత్వ అంచన సరికాదు

## - ఏఎన్‌యు మాజీ వీసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి23, ప్రభాతవార్త:** ఒక వక్తి ఎంత జ్ఞానవంతుడైనా పరిగణలోకి తీసుకోకుండా భాషా, ప్రాంతం, భావం, భౌతికదేహాలను పరిగణలోకి తీసుకుని వ్యక్తిత్వ నిర్మాణ అంచనా సరికాదని ఏఎన్‌యు పూర్వ వీసి ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అన్నారు. ఏఎన్‌యులో రూసా 2.0 సహకారంతో 'ఇంగ్లీష్ విభాగం లింగ్విస్టిక్స్ ఇన్ యాక్షన్: ఎంపవరింగ్ ఇంగ్లీష్ ఎడ్యుకేటర్స్ విత్ అప్లైడ్ ఇన్‌సైట్స్' అనే అంశంపై ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. తొలిరోజు కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి ఎంత జరుగుతున్నా అణచివేత అనేది సర్వసాధారణంగా ఉంటుందని దానిపై ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాలు విస్తృత ప్రచారాన్ని చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని ప్రజలను చైతన్య పరచటంలో సామాజిక మాధ్యమాల పాత్ర చాలా కీలకంగా ఉందన్నారు. అటువంటి మాధ్యమాల ద్వారా చిన్న చిన్న అవినీతి ఆరోపణలు, వివక్ష, అణచివేత అనే అంశాలపై అతి తక్కువ ప్రచారం జరుగుతుందన్నారు. వీటి నుంచి సంబందించి విభాగాల ప్రజలను విముక్తులుగా చేసేందుకు సినీ పరిశ్రమ పాత్ర కూడా చాలా ఉంటుందన్నారు. ఆయా అంశాలపై అణగారిణ వర్గాలవారు, పీడిత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపేలా సినిమాలు రావాలన్నారు. గతంలో విదేశీ చిత్రాలు ప్రపంచ యుద్దాలు జరిగిన తరువాత




అక్కడి వారి స్థితిగతులు వాస్తవాలకు దగ్గరగా ఉండేలా వచ్చాయన్నారు. నేడు అవి ప్రపంచంలో అరుదుగా వస్తున్నాయన్నారు. అలాగే భాషకు, భౌతిక దేహానికి ఉన్న సంబంధాన్ని వివరించారు. భౌతికంగా ఒక వక్తిని చూసి తక్కువ అంచనా వేయకూడదని నేడు అదే జరుగుతుందన్నారు. ఉన్నత వర్గాలకు చెందినది ఏ చిన్నదైనా ఎంతో ఉన్నతంగా చూపడం, తక్కువ కులంలో వారు ఎంత జ్ఞానం సంపాదించినా కులం, రంగు, దేహంలను పరిగణలోకి తీసుకుని నేటి సమాజం ముందుకుసాగడం బాధాకరమన్నారు. సమాజంలో మార్పు వస్తేనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమౌతుందని వివరించారు.

# క్రైస్తవుల స్మశాన వాటిక సమస్యలు పరిష్కరించండి

## -జిల్లాకలెక్టర్‌ను కోరిన పాస్టర్లు క్రైస్తవ సంఘాల నాయకులు

**గుంటూరు విద్య మార్చి 23 ప్రభాతవార్త :** గత 25 ఏళ్లుగా క్రైస్తవుల సమాధి తోటలన్నీ గుంటూరు నగరంలో నిండిపోయాయని ప్రతి సమాధిలో మూడు నుండి నాలుగు పార్థివ దేహాలను సమాధి చేయడం జరుగుతున్నది. ప్రభుత్వం తక్షణం స్పందించి గుంటూరు నగరంలో నగరంలోనీ నాలుగు మూలల నాలుగు సమాధి తోటలను ఏర్పాటు చేయాలని, గోరంట్లలోనీ మున్సిపల్ స్థలంలో ఏర్పాటుచేసిన బరియల్ గ్రౌండ్ ని క్రైస్తవులకు అప్పజెప్పాలని కోరుతూ ఆర్.సి.యం చర్చి ఫాదర్స్ , ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్, జకిన్ ప్రార్థనా మందిరం, ఆల్ ఇండియా క్రిస్టియన్ ఉమెన్ అసోసియేషన్ ల నాయకులు ప్రతినిధులు గుంటూరు జిల్లా కలెక్టర్ ను గ్రీవెన్స్ లో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆర్సీ ఎం చర్చ్ ఎస్సీ బీసీ డయాసిస్ కోఆర్డినేటర్ ఫాదర్ చంద్రమోహన్ జిల్లా కలెక్టర్కు సమస్యను వివరించారు. సమాధులకు స్థలాలు లేక క్రైస్తవులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే యుద్ధ ప్రాతిపదిక పైన క్రైస్తవులకు గుంటూరు నగరంలో సమాధి తోటలకు స్థలాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఐక్య ( ఆల్ ఇండియా క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ ) వ్యవస్థాపక జాతీయ నాయకులు డాక్టర్ గోళ్ళమూడి రాజు సుందర్ బాబు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రెండుసార్లు మూడుసార్లు ర్యాలీలుగా రావడం ధర్నాలు జరపటం పరిపాటి అయిపోయిందని, ఇప్పటికి అనేక మార్లు తాము కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిలకు సంక్షేమ శాఖ కమిషనర్లకు వినతి పత్రాలు అందజేశామని అన్నారు. అయినా ఫలితం లేదని, గత సంవత్సరం మేయర్ కు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ కు వినతి పత్రాలు ఇచ్చినట్లు అయినా ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని డాక్టర్ గొల్లమూడి రాజసుందర్ బాబు ఆవేదనతో వివరించారు.క్రైస్తవులందరూ చాలా ఆగ్రహంగా ఉన్నారని సమస్యను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దృష్టికి డాక్టర్ రాజా సుందర్ బాబు బలంగా తెచ్చారు.



# భగత్‌సింగ్ ఆశయాలను ముందకు తీసుకెళ్ళాలి

## -మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

**గుంటూరు కల్చరల్,మార్చి 23, ప్రభాతవార్త :** సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీర కిశోరం భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్ళాలని మాజీ ఎమ్మెల్సీ,జన విజ్ఞాన వేదిక రాష్ట్ర




అధ్యక్షులు కె.ఎస్.లక్ష్మణరావు పిలుపు నిచ్చారు.భగత్‌సింగ్ 95వ వర్థంతి సందర్భంగా అవగాహన సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహానికి పలువురు పురప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదులను పారద్రోలండి, విప్లవం వర్థిల్లాలి అంటూ భగత్‌సింగ్ 23ఏళ్ళ వయస్సులోనే దేశం కోసం ఉరికొయ్యను ముద్దాడారని,అదే రోజున భగత్‌సింగ్‌తోపాటు సుఖ్‌దేవ్,రాజ్‌గురు లు కూడా ఉరి తీయబడ్డారని,వారి త్యాగాలను భావితరాలకు తెలియజేసేలా ఇప్పుడున్న విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహాన్ని వచ్చే మార్చి 23నాటికి ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు.జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ పార్టీ స్థాపించి దేశ స్వాతంత్ర్యంలో పాల్గొన్న అత్యంత ప్రభావశీల విప్లవకారుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు.అవగాహన సంస్థ వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి ప్రసంగిస్తూ భగత్ సింగ్ డైరీలోని పలు వ్యాఖ్యాలు తన దార్శనిక అవగాహనకు అద్దం పడతాయని,అలాంటి మహనీయులకు ప్రజలు ఏడాదిలో ఒకటి,రెండు రోజులు కాకుండా ప్రతినిత్యం నమస్కరించాలని కోరారు.మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు ప్రసంగిస్తూ నగరంలో గల స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలను పునరు ద్ధరించడం ద్వారా వారి త్యాగాలను నేటి,భావి తరాలకు తెలియజేయ గలమని,భగత్ సింగ్ కాంస్య విగ్రహ నిర్మాణానికి పున:నిర్మాణ కమిటినీ స్వాగతించారు.కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు,జన చైతన్న వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయరెడ్డి, సంస్కార భారతి కార్యదర్శి శ్రీధర్‌బాబు, యోగాచార్యులు ఎ.ఇందుశేఖర్, వి.వి.కే. సురేష్, ఎం.భగత్, సదాశివన్, ఐ.చంద్రయ్య,ఎల్.మురళీకృష్ణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# క్షేత్రస్థాయిలో నిరుపయోగంగా మారిన వినియోగదారుల రక్షణ చట్టం

**గుంటూరు కల్చరల్,మార్చి 23,ప్రభాతవార్త :** అనైతిక వ్యాపార దోరణులనుంచి వినియోగదారులను కాపాడేందుకు కేంద్రం తెచ్చిన ప్రత్యేకచట్టం క్షేత్రస్థాయిలో కోరల్లేని పులిగా తయారవటంలో అన్ని వైపుల నుండి వినియోగదారులు మోసానికి గురవుతూనే ఉన్నారని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వ్యక్తలు అభిప్రాయపడ్డారు.సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల వెతలకు అంతూ పోంతు లేకుండా పోతుందని,వినియోగదారుడే రాజు అన్నది గోడమీద నినాదంగానే మిగిలి పోతుందన్నారు.సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు ఎస్.కృష్ణారావు మాట్లాడుతప వినియోగదార్ల కమీషన్ల భర్తీలో జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినా ఉపయోగం ఉండడం లేదని దేశం మొత్తంమీదర 90జిల్లాల్లో వినియోగదార్ల కమీషన్లే లేవని అన్నారు,.సమావేశంలో అవగాహన వినియోగదార్ల సంస్థ కార్యదర్శి భావన్నారయాణ,పివి ప్రసాద్‌లు ప్రసంగించారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

**పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో సోమవారం స్వాతంత్ర్యం కోసం పోరాడిన విప్లవ వీరుడు సర్దార్ భగత్‌సింగ్ వర్ధతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




మామిళ్ళపల్లి బస్టాండ్ సెంటర్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్ చేసిన ఉద్యమాన్ని, ఆయన జీవిత విశేషాలను, తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, ఆరేటి రామారావు, అంకమయ్య, తిరుపతయ్య, సుబాని,అబ్రహం, వలి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ స్టెమ్ 4.0కు జడ్పీహెచ్‌ఎస్ వేములూరుపాడు విద్యార్థులు ఎంపిక

**గుంటూరు విద్య మార్చి 23 ప్రభాతవార్త :** డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మరియు గుజరాత్ ప్రభుత్వం వాళ్ల సంయుక్తంగా నిర్వహించే జాతీయస్థాయి నేషనల్ స్టెమ్ క్విజ్ 4.0కు జడ్పీహెచ్‌ఎస్



వేములూరుపాడు 9 వ తరగతి విద్యార్థులు షేక్ సుహాన మరియు పఠాన్ ఆరిఫా ఎంపికయ్యారు. ఈనెల 25,26 తేదీలలో గుజరాత్ లోని అహ్మదాబాద్ సైన్స్ సిటీలో జరిగే ఫైనల్స్ లో ఈ విద్యార్థులు పాల్గొనబోతున్నారు అని జడ్.పి.హెచ్.ఎస్. వేములూరుపాడు. ప్రధానోపాధ్యాయులు ఎల్ సాంబయ్య తెలిపారు. వీరికి గైడ్ టీచరుగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు వి ఎస్ రామాంజనేయులు వ్యవహరించారు. గతంలో ఈ పాఠశాల విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ల, క్విజ్, గేమ్స్ లోను అనేక విజయాలు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని జిల్లా విద్యాశాఖ అధికారి సలీం బాషా ,డిఎస్ఓ గౌస్ మీరా ,ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

# ఇంగ్లీష్ విభాగంలో 6రోజుల ఎఫ్‌డిపి ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి23, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో రూసా 2.0 సహకారంతో ఇంగ్లీష్ విభాగం 'లింగ్విస్టిక్స్ ఇన్ యాక్షన్: ఎంపవరింగ్ ఇంగ్లీష్ ఎడ్యుకేటర్స్ విత్ అప్లైడ్ ఇన్‌సైట్స్ ' అనే అంశంపై ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం సోమవారం ప్రారంభమైంది. ఉన్నత విద్యామండలి వైస్ చైర్‌పర్సన్




ఆచార్య కె.రత్నషీలామణి ముఖ్యవక్తగా పాల్గొన్నారు. ఎఫ్‌డిపి డైరెక్టర్ డాక్టర్ ఈ.భవాని అధ్యక్షత వహించిన ప్రారంభ కార్యక్రమంలో రత్నషీలామణి మాట్లాడుతూ ఆధునిక విద్యా వ్యవస్థలో లింగ్విస్టిక్స్ ప్రాముఖ్యతను, బోధనలో దాని అనువర్తనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎల్.ఉదయకుమార్, ఓఎస్‌డి ఆచార్య ఆర్‌విఎస్‌ఎస్. ఎన్.రవికుమార్, ఏపి సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ జి.కె.పరిమళ, సేవా భారతి ట్రస్ట్ మైసూరు అకడమిక్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ రవిశాస్త్రి, విభాగం అధ్యాపకులు ఆచార్య చెన్నారెడ్డి, డాక్టర్ మంజూష, డాక్టర్ నరసింహారావు, పరిశోధకులు, విద్యార్థులు, వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# దూరవిద్య పీజీ అడ్మిషన్ల దరఖాస్తు గడువు పొడిగింపు

## - డైరెక్టర్ వెంకటేశ్వర్లు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి23, ప్రభాతవార్త:** ఏఎన్‌యు దూరవిద్యా కేంద్రం పీజీ ప్రవేశాల గడువును పొడిగించినట్లు డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. ముందుగా నిర్ణయించిన ఈనెల 25వ తేదీతో ప్రవేశాల గడువు ముగియనుండగా ఆ తేదీలలో మార్పులు చేశామని వెల్లడించారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 27వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ఎంబిఏ. ఎంసిఏ కోర్సులతో పాటు అన్ని పీజీ ఆర్ట్స్, సైన్స్ కోర్సులు ప్రవేశాలకు ఈ పొడిగించిన తేదీలు పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. 2025 ఐసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ప్రవేశాలు పొందవచ్చునని ఆచార్య వెంకటేశ్వర్లు వెల్లడించారు. వివరాలకు 0863-2346208/ 214/222, 9848477441 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



